# అధికారం కోసం కాదు ప్రజా సమస్యల పై పోరాటమే నా ధ్యేయం

- నాగారం పర్యటన లో జన జాగృతి కవితక్కా
- మురికి కాలువ సమస్య., బస్తీ దవాఖాన, ప్రాథమిక పాఠశాల, అవసరం లను కవితక్కా ముందుంచినా భవానీ నాగర్ వాసులు
- జవహర్ నాగర్ లోని డంపింగ్ యార్డు ను సందర్శించినా కవితక్కా







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం గ్రేటర్ పరిధిలో రాంపల్లి చౌరస్తా లోనీ భవానీ నాగర్ లో జన జాగృతి నాగారం అద్యక్షులు ఎత్తారీ గణేష్ ఆధ్వర్యంలో జన జాగృతి సమితి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలోని లో మొట్ట మొదటిది ప్రముఖంగా ప్రజలు ఇబ్బందీ పడుతున్నా సమస్య మురికి కాలువ సమస్య. ఈ సమస్య తో ప్రజలు సాయంత్రం కాగానే డోర్లు మూసేసుకోవాల్సినా పరిస్థితి నెలకొంది అని తెలిపారు. ఎన్ని ప్రభుత్వలు వచ్చినా మా సమస్య కు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు తో కొంత వరకూ సమస్య పరిష్కారం అవుతుంది అని భవానీ నాగర్ కాలనీ వాసులు కవితక్కను కోరారు. ఈ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. అలాగే కాలనీ కి ఒక బస్తీ దవాఖాన, ప్రాథమిక పాఠశాల అవసరం ఉందని జన జాగృతి జనం బాట కార్యక్రమం లో కవితక్కా కు భవానీ నాగర్ కాలనీ వాసులు తెలిపారు. అలగే కాలనీ వాసులు కు భవన నిర్మాణ కార్మిక కార్డులు కవితక్క అందచేశారు. అలాగే జన జాగృతి సమితి మహిళా నాయకురాలు భవానీ మాట్లాడుతూ.. కాలనీ లో మిగిలినా వారికి ఈ కార్డు లు ఉచితంగా అందిస్తానని తెలిపారు. అలాగే జన జాగృతి సమితి అద్యక్షులు కవిత జన జాగృతి జనం బాట కార్యక్రమం లో బాగంగా జవహర్ నాగర్ డంపింగ్ యార్డ్ ను కూడా సందర్శించారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పాటించకుండా రాంకీ సంస్థ జవహర్ నాగర్ ప్రజలకు ఇబ్బందలకు గురిచేస్తుంది అని జవహర్ నాగర్ ప్రజలు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ఎంత వరకు అయినా పోరాడుతానని కవిత తెలిపారు.ఈ కార్యక్రమ లో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి,రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ఎత్తరి మారయ్య,రాష్ట్ర వేముల భవాని, లలిత యాదవ్,అభిలాష్, వరికుప్పలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటాస్వతంత్ర సర్పంచ్ అభ్యర్తి లొంక సంగమేశ్వర్







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్తి లొంక సంగమేశ్వర్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సేవలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు అదేవిధంగా గ్రామ ప్రజలు కులమత బేధాలు లేకుండా అన్ని సంఘాలు మద్దతు తెలుపుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే తప్పకుండా తీరుస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పొట్టిపల్లి గ్రామప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో రుణపడి ఉంటాస్వతంత్ర అభ్యర్ధి గౌండ్ల నాగ లత ప్రచారం జోరు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పొట్టి పల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గౌండ్ల నాగ లత ఇంటింటి ప్రచారం నిర్వహించడం ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ ఇప్పటికైనా సర్పంచ్ అభ్యర్థిని సేవ చేసే అభ్యర్థిని ఎంచుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండే అభ్యర్థిని ఓటు వేసి గెలిపించుకోవాలని అన్నారు గతంలో గ్రామ ప్రజలకు పింఛన్లు మరియు ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలకు సేవలందించి పనిచేశాను ఇప్పుడు కూడా గెలిచిన అనంతరం తప్పకుండా నిరంతరం కృషి చేస్తూ అందరికి అందుబాటులో ఉంటూ రుణపడి ఉంటాను అని అన్నారు గ్రామ ప్రజలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు





# గ్రామ సేవకై వస్తున్న ఆశీర్వదించండి: సర్పంచ్ అభ్యర్థి చెర్లపల్లి స్వామి గౌడ్

- కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రరం గ్రామ పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చె చెర్లపల్లి స్వామి గౌడ్ ని కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో జోరు పెంచి ఓటర్లలను ఓటు అభ్యర్థించారు, ఈ సందర్భంగా చెర్లపల్లి స్వామి గౌడ్,మాట్లాడు తు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గా తన ప్రస్థానం కొనసాగిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు, గత 8 సంవత్సరాల నుండి గ్రామంలో చేస్తున్న అభివృద్ధికి తన వంతు గా సేవ పనిచేస్తూ పలువురికి ఆదర్శమయ్యాడు అదే స్ఫూర్తితో సర్పంచ్ గా పోటీ చేస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పోటీలో నిలబడ్డానని అన్నారు, తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మూడు దేవాలయాల వద్ద మూడు మినీ వాటర్ ట్యాంకులు, గ్రామ ప్రజల తాగునీటి




అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫిల్టర్ వాటర్ మిషన్ ఏర్పాటు చేయిస్తానని, గ్రామానికి బోర్ ని వేయిస్తానని హామీ ఇచ్చారు, ముఖ్యంగా గ్రామాభివృద్ధిలో ఎల్లప్పుడు ముందుండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు,



ముఖ్యంగా యువకుల భవిష్యత్తు ఉద్యోగులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అందుకు తనకు ప్రతి ఒక్కరు మద్దతిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి బిజెపి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోమతోన్మాదులను చిత్తుగా ఓడించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో అభివృద్ధిని సాధించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజోద్దీన్ అన్నారు. ఆదివారం సదాశిపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాజోద్దీన్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, తండాల్లో కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మద్దతు తెలుపుతున్న వారిని భారీ మెజార్టీతో ప్రజలు ఎన్నుకొని ప్రజా సమస్యలను పరిష్కరించే వారికి స్థానం కల్పించాలన్నారు. మతోన్మాద శక్తులను బిజెపి నేతలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు సిపిఐ నాయకులు కార్యకర్తలు ఓటు వేసి పార్టీ గెలిచేలా కృషి చేయాలని కోరారు. మావోయిస్టు హిడ్మా ఎన్కౌంటర్ ఒక బూటకం అన్నారు. అడవి సంపదను దోచుకొని దాని అంబానీలకు అప్పగించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఆదివాసీలో జీవితాలను ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, నాయకులు సాదిక్ అలీ పూలమ్మ, జ్యోతి సరస్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

# మా తండ్రి చేసిన వృత్తి సేవలో నేనుకూడ గ్రామప్రజలకు రుణపడి ఉంటా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్తి కమ్మరి సత్యనారాయణ







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్తి కమ్మరి సత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా. సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను మా నాన్న కమ్మరి అంజయ్య వృత్తి రీత్యా 50 సంవత్సరాలు గ్రామ ప్రజలకు వృత్తి పరంగా ఆయన సేవలందించారు నేను కూడా ఆయన అడుగుజాడల్లో 30 సంవత్సరాలు సేవలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నాము అదేవిధంగా గ్రామ ప్రజలు కులమత బేధాలు లేకుండా అన్ని సంఘాలు మద్దతు తెలుపుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే తప్పకుండా తీరుస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోఋణపడి ఉంటానని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాప్రా డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజల కోసం ముందడుగు!

- గోగికర్ శివకుమార్



**కాప్ర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం సాయి నగర్ స్మశాన వాటిక ముందు నెలకొన్న మట్టి కుప్పలు, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అలాగే సాయి నగర్ %-% సాయిబాబా నగర్ ప్రాంతాల్లో నెలకొన్న స్ట్రీట్ లైట్ సమస్యలు కారణంగా ప్రతిరోజూ ప్రజలు చీకట్లో ఇబ్బంది పడుతున్నారు. ఈ రెండు ముఖ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలనే కోరుతూ, కమిషనర్ కి గోగికర్ శివకుమార్ వినతిపత్రం సమర్పించారు.ప్రజల సమస్యలంటే బాధ్యతతో. కాప్రా డివిజన్ అభివృద్ధి కోసం ప్రతి చిన్న సమస్యనైనా పట్టించుకుని పరిష్కారం దిశగా ముందుకు సాగుతాను అని ప్రజల కోసం %-% ప్రజలతో కలిసి ముందుకు సాగుతాను అని గోగికార్ శివకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

